# అభివృద్ధి కోసం అంజిరెడ్డిని గెలిపించుకుందాం: రేవూరి ప్రకాశ్ రెడ్డి



**జీ న్యూస్, హనుమకొండ**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, వెంకటేశ్వర్ల పల్లి గ్రామ అభివృద్ధికి సహకరించాని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. శుక్రవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజిరెడ్డి, వార్డ్ మెంబర్ల గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వచ్చే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వెంకటేశ్వర్ల పల్లి గ్రామ కాం గ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజి రెడ్డి ఉంగరం గుర్తు, వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రజ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు గద్దెనెక్కగానే ప్రజలను మరచి పోయి, అభివృద్ధి ముసుగులో దోచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఆయా గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు ఇచ్చే బాధ్యత తనదేనన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలను వివరించాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారిస్తే, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే ప్రతి రూపాయి ఖర్చు పెడుతుందన్నారు .

# రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు ఎంపీ వద్దిరాజు వినతి

**జీ న్యూస్, ఖమ్మం**

ఖమ్మం రైల్వే స్టేషన్ లో ప్రయాణీకుల సౌకర్యార్థం పలు సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ సదుపాయం కల్పించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేశారు. కరోనా మహమ్మారి ప్రబలిన సమయంలో రద్దు చేసిన పలు ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని కో రామన్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్లే ప్ర యాణీకుల సౌకర్యార్థం గయామాస్, స్వర్ణ జయంతి, జైపూర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను ఖమ్మం స్టేషన్ లో నిలిపే విధంగా అధికారులకు వెంటనే తగు ఆదేశాలివ్వాల్సిందిగా చెప్పామన్నారు. స్వామి అయ్యప్ప కొలువైన కేరళలోని శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఖమ్మంలో కేరళ ఎక్స్ ప్రెస్ కు హాల్టింగ్ సదుపాయం కల్పించాల్సిందిగా వినతిపత్రంలో పేర్కొన్నామన్నారు. గార్ల రైల్వే స్టేషన్లో శాతవాహన, ఇంటర్ సిటీ రైళ్లను ఆపడంతో పాటు స్టేషన్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో రద్దు చేసిన కాజీపేట - విజయవాడ, డోర్నకల్ - భద్రాచలం, కాజీపేట - మణుగూరు, కొల్హాపూర్ ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలన్నారు, కాకతీయ ప్యాసిం జర్ రైలుకు తడికలపూడి, చీమలపాడు, బేతంపూడి స్టేషన్లలో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కాజీపేట-విజయవాడ ప్యాసింజర్ రైలును భక్తుల సౌకర్యార్థం తిరుపతి వరకు పొడిగించాలని, కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్ కు ఉదయం పూట మరో రైలును ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిని కోరారు. తన దృష్టికి తెచ్చిన సమస్యల పట్ల రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు తగు ఆదేశాలిస్తామని హామీ ఇచ్చారన్నారు.





# చొల్లేటి కిషన్ రెడ్డి కి ఘన నివాళి

**జీ న్యూస్ హుజూరాబాద్**

ఇటీవల మృతి చెందిన హుజూరాబాద్ క్లబ్ సంయుక్త కార్యదర్శి చొల్లేటి కిషన్ రెడ్డి కి క్లబ్ సభ్యులు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఉదయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సభ్యులు కిషన్ రెడ్డితో గడిపిన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తర తమ బేదాలు లేకుండా అందరిని కలుపుకుపోయి, అరమరికలు లేకుండా ఉండేవాడన్నారు. క్లబ్లో కిషన్ రెడ్డి ఉన్నంత సేపు లాఫింగ్ క్లబ్లా మారిపోయేదని గుర్తుకు చేసుకున్నారు. ఎవరికి చిన్న సమస్య వచ్చినా తాను ముందుకు వచ్చి వారికి ధైర్యం చెప్పి, అండగా ఉండేవాడన్నారు. ఎప్పుడూ ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండే కిషన్ రెడ్డి లేని లోటు తీర్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎర్రం నారాయణ రెడ్డి, వీర సేనారెడ్డి, కంకనాల భగవాన్ రెడ్డి, పుల్లూరి ప్రభాకర్ రావు, బండ శ్రీనివాస్, వర్థినేని రవీందర్ రావు, మెకల రాజిరెడ్డి, పల్కల శ్రీనివాస్ రెడ్డి, ఎరం రాజన్న, పాశం మల్లారెడ్డి, సంపత్ రావు, మంద రమేష్, విడపు రాజు, గర్రెపెల్లి శ్రీనివాస్, వొడ్నాల సత్యం, చింత శ్రీనివాస్, అడెపు సూర్యం, లక్ష్మణ మూర్తి, కత్తెరమల్ల సదానందం, రావుల రాజ లింగారెడ్డి, గోలి సురేష్, సృజన్, బాస్కర్ రెడ్డి, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య


**జీ న్యూస్, హుజూరాబాద్**



అభిలాష్ (ఫైల్)

హుజూరాబాద్ మండలంలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన యువకుడు శుక్రవారం ఆత్మహత్య చేసు కున్న ఘటనతో గ్రామం విషాదంలో మునిగిపోయింది. మృతుడు గ్రామానికి చెందిన కొక్కొండ రమేష్, రజితల కుమారుడు అభిలాష్ (19) సింగపూర్ కిట్స్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం తెల్లవారు జామున ఇంటి వద్ద ఉన్న బాత్రూంలో ఉరివేసుకుని అభిలాష్ ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు గమనించి హుజూరాబాద్ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అతను అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉన్నాయని, ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామన్నారు.

# అభివృద్ధి కోసం అంజిరెడ్డిని గెలిపించుకుందాం: రేవూరి ప్రకాశ్ రెడ్డి



**జీ న్యూస్, హనుమకొండ**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, వెంకటేశ్వర్ల పల్లి గ్రామ అభివృద్ధికి సహకరించాని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. శుక్రవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజిరెడ్డి, వార్డ్ మెంబర్ల గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వచ్చే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.... వెంకటేశ్వర్ల పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎరుకల అంజి రెడ్డి ఉంగరం గుర్తు, వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రజ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు గద్దెనెక్కగానే ప్రజలను మరచి పోయి, అభివృద్ధి ముసుగులో దోచుకున్నారని విమర్శించారు.

# బ్యాగు దొంగిలించిన వ్యక్తికి రిమాండ్

## వివరాలు వెల్లడిరచిన సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి

**జీ న్యూస్, సిరిసిల్ల:** బస్సులో ప్రయాణికుడి వద్ద డబ్బుల బ్యాగును దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి పేర్కొన్నారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. వేములవాడకు చెందిన నార్ల శ్రీనివాస్ హైదరాబాదులోని హోల్‌సేల్ దుకాణాలకు చెల్లించాల్సిన రూ.3,97,500 నగదుతో పాటు తన ఆధార్ కార్డు, పాన్ కార్డు, హెల్త్ కార్డు, ప్రెస్ అక్రిడేషన్ కార్డు, బస్ పాస్, రెండు చెక్కులు ఉన్న పర్సును క్యాష్ బ్యాగ్‌లో ఉంచుకొని ఈనెల 3న ఉదయం 11:40 గంటలకు వేములవాడ బస్టాండ్ వద్ద బస్సు ఎక్కాడు. చివరి సీట్ కింద బ్యాగ్ ఉంచి కూర్చున్న ఆయన కొద్దిసేపటికే ముందు సీటుకు మారి కూర్చున్నాడు. దాదాపు 12:15 గంటలకు బస్సు తంగళ్లపల్లి వద్దకు చేరుకునే వెనుక సీటుకు వెళ్లి చూసినప్పుడు బ్యాగ్ కనిపించకపోవడంతో కండక్టర్‌ను విచారించాడు. సిరిసిల్ల వద్ద ఒక వ్యక్తి బస్సు దిగినట్టు చెప్పగా, శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసుకున్నారు. పోలీస్ సిబ్బంది వెంటనే రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వేములవాడ నుంచి సిరిసిల్ల వరకు ఉన్న అన్ని సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితుడిని వేములవాడ మండలం రుంద్రారం గ్రామానికి చెందిన బండారి బాలరాజుగా గుర్తించి శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. బాలరాజును విచారించగా నిందితుడు తాను వేములవాడలోనే సిద్దిపేట్ బస్సులో ఎక్కి వెనుక సీటులో కూర్చున్నట్టు, పిర్యాది తన పక్కనే బ్యాగ్‌ను సీట్ కింద పెట్టినట్టు గమనించి అవకాశం దొరికినప్పుడు బ్యాగ్‌లో ఉన్న డబ్బులను చూసి దొంగతనం చేయాలని భావించి, సిద్దిపేట్ టికెట్ తీసుకున్నప్పటికీ చంద్రంపేట్ వద్ద దిగానని అంగీకరించాడు. పోలీసులు నిందితుడి వద్ద నుంచి మొత్తం నగదును రికవరీ చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ బస్సులలో ప్రయాణించేటప్పుడు చుట్టుపక్కల ఉన్న వారిని గమనించి విలువైన వస్తువులు, నగలు మరియు డబ్బులు ఉన్న బ్యాగులను వారి చేతిలోనే ఉంచుకోవాలని సూచించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి కేసును చేధించిన పట్టణ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సిబ్బంది శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, రవికుమార్‌ను డీఎస్పీ అభినందించారు.

# విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలి

- క్రీడలతో శారీరక, మానసిక అభివృద్ధి
- ప్రణాళిక ప్రకారం చదివి లక్ష్యం చేరుకోవాలి
- ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- కేంద్రీయ విద్యాలయం వార్షిక ఆటల పోటీలు ప్రారంభం
- అలరించిన విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు





**జీ న్యూస్, తంగళ్లపల్లి:** విద్యార్థులు చదువుతోపాటు ఆటలోనూ రాణించాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. కేంద్రీయ విద్యాలయం వార్షిక ఆటల పోటీలు 2025- 26 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరు కాగా, స్కౌట్స్ అండ్ గైడ్స్ స్వాగతం పలికారు. ఆటల పోటీల జెండాను ఆవిష్కరించి, ప్రారంభించారు. విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి లక్ష్యం చేరుకోవాలని పిలుపు ఇచ్చారు. విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్స్ ఆడవద్దని, ప్రతి రోజు గంట పాటు ఆటలు ఆడాలని సూచించారు. క్రీడలు, యోగా సాధనతో శారీరక, మానసిక సమతుల్యత, అభివృద్ధి సాధ్యమని వివరించారు. తరగతి గది పుస్తకాలతోపాటు లైబ్రరీ లోని ఇష్టమైన పుస్తకాలు, దిన పత్రికలు చదవాలని పేర్కొన్నారు. వివిధ అంశాలపై అవగాహన వస్తుందని వివరించారు. గత ప్రశ్నాపత్రాలు, మోడల్ పేపర్లు ప్రాక్టీస్ చేయాలని సూచించారు. దీంతో వార్షిక, పోటీ పరీక్షల్లో విజయం సాధించడం సులువు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శేషా ప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయం గా ముందుకు..

## సర్పంచ్ అభ్యర్థి.. గిర్మాయి చిన్న దేవన్న



**జీ న్యూస్ లోకేశ్వరం**

గ్రామాభివృద్దే ధ్యేయం గా, ప్రజలకు సేవ చేసేందుకు సర్పంచ్ బరిలో ప్రజల ముందుకు వచ్చానని సర్పంచ్ అభ్యర్థి గిర్మాయి చిన్న దేవన్న అన్నారు. లోకేశ్వరం మండలం లోని కనకాపూర్ గ్రామానికి బీసీ జరల్ రిజర్వేషన్ కేటాయించ బడింది. దీంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ బరిలో గిర్మాయి చిన్న దేవన్న పోటీలో ఉన్నారు. గతంలో రాజకీయ నాయకుడిగా గ్రామంలోని అన్ని వర్గాల వారితో కలిసిపోయే అందరికి అందుబాటులో ఉండే వ్యక్తిగా పేరుపోందాడు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా అందరి సహాయంతో ముందుకు సాగుతూ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నానన్నారు. గ్రామ ప్రజల ఆశీర్వాదం తనవెంటే ఉందని పూర్తి నమ్మకం ఉందని, చాలా మంది పెద్దలు, గ్రామస్థులు, శ్రేయోభిలాశుల సూచనలతో ప్రజలకు సేవ చేసేందుకు పోటీ చేస్తున్నానన్నారు. అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికై గ్రామస్తులు తనను ఆశీర్వ దించి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు.

